


# నవభూమి వరంగల్


అనుబంధం

10 ఫిబ్రవరి,2025 సోమవారం పేజిలు:4

www.epaper.navabhoomi.in


## ధ్యానం సర్వరోగ నివారిణి

# సత్య జ్ఞాన ప్రసాదిని



**మహాముత్తారం ఫిబ్రవరి09 నవభూమి:** ధ్యానం ఆరోగ్యానికి ఒక దివ్య ఔషధం, మానసిక ఒత్తిడి నుండి ఉపశమనాన్ని కలిగిస్తుంది. మనసును క్రమబద్ధం చేసి ప్రశాంతతను కలిగిస్తుంది. ధ్యానం చేయడం ద్వారా అసహనం, అసంతృప్తి, భయం, ఆందోళన తొలగిపోతాయి. మానవుడు నిద్ర ద్వారా శక్తిని పొందుతూ రోజువారి పనులకు ఖర్చు చేస్తున్నాడు, ఆ యొక్క శక్తి సరిపోక రోగాలు వ్యాధుల పాలవుతున్నాడు. అదే విశ్వశక్తి ధ్యానం చేయడం ద్వారా రెట్టింపు వస్తుంది. ఆ ఎనర్జీ శరీర అణువణువున ప్రవహించి శరీరాన్ని శక్తివంతం చేస్తుంది. దేవతలు, ఋషులు కనుగొన్న ఈ మార్గం సర్వ మానవాళి శ్రేయస్సుకు ఉపయోగపడుతుంది. ఆనాడు గౌతమ బుద్ధుడు శ్వాస మీద ధ్యాస ఉంచి కఠోరమైన సాధన చేసి జన్మ పరంపరను తెలుసుకున్నాడు. ధ్యానం వలన లాభాలను ప్రపంచానికి పరిచయం చేశాడు. కానీ ప్రపంచం మాయ లోకంలో పడి మర్చిపోయింది. ఈనాడు పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ మూమెంట్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు బ్రహ్మర్షి పితామహ పత్రీజీ గారు ప్రపంచవ్యాప్తంగా ధ్యానం పరిచయం చేశారు. భారతదేశంలో, ప్రపంచంలో కోట్లాదిమంది పిరమిడ్ ధ్యానం చేస్తున్నారు. దేశ విదేశాలలో పట్టణం నుండి పల్లె వరకు అంతటా పిరమిడ్ ధ్యానం విస్తరించింది. పిరమిడ్ మాస్టర్ల సహకారంతో ప్రతి మనిషి తనను తాను తెలుసుకుంటున్నాడు. తమలోని అంతర్గత శక్తిని వెలికి తీసేందుకు ప్రయత్నం చేస్తున్నాడు. ముక్కులోని గాలి ముక్తికి మరి ధారయ అని వేమన చెప్పినట్లు శ్వాస మీద ధ్యాస ఉంచి ప్రతి మనిషి ప్రతి రోజు ధ్యానం చేయాలి. తినగా తినగా వేపాకు తీయగా ఉండునట్లు ధ్యాన సాధన చేయగా చేయగా మానవుడు తలుచుకున్న సంకల్పాన్ని తప్పకుండా సాధిస్తాడు. ధ్యానం వలన జ్ఞానం వస్తుంది, జ్ఞానం వలన ముక్తి వస్తుంది. ధ్యానం రోజువారి పనులలో ఒక భాగంగా అలవాటు చేసుకోవాలి. ధ్యానం చేయడానికి హిమాలయాలకు పోవలసిన అవసరం లేదు, ఎవరి ఇంట్లో వాళ్లు హాయిగా స్థిర సుఖాసనంలో కూర్చొని శ్వాస మీద ధ్యాస ఉంచి ధ్యానం చేసినట్లయితే అనేక ప్రయోజనాలు కలుగుతాయి.

## సుప్రీంకోర్టులోని ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై

# స్పందించిన కడియం శ్రీహరి

- ఉన్నతమైన న్యాయ స్థానం తీర్పును తప్పకుండా శిరాసా వహిస్తా
- ఉపఎన్నికలు వస్తే తప్పకుండా పోటీలోను ఉంటాను
- మాజీ ఉప ముఖ్య మంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే,కడియం.శ్రీహరి



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 09** సుప్రీం కోర్టులోనీ ఎమ్మెల్యేల అనర్హత ఫిటీషన్ పై ,ఉన్నతమైన న్యాయ స్థానం తీర్పును తప్పకుండా శిరసావహిస్థానని మాజీఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం.శ్రీహరి తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సుప్రీం కోర్టులోనీ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై స్పందించడం జరిగిందన్నారు.ఉన్నతమైన న్యాయస్థానం తీర్పును తప్పకుండా శిరసా వహిస్తానని తెలిపారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ఉప ఎన్నికలు వస్థే తప్పకుండా పోటీలో ఉంటానని తెలిపారు బిఆర్ఎస్ పార్టీ స్వార్థపరమైనరాజకీయాలు చేస్తుందని,ఆపార్టీ ఒక్కసారి వేనిక్కి తిరిగి చూసుకుంటే మంచిదని హితవు పలికారు ఫిరాయించిన ఎమ్మెల్యేలను మంత్రులుగా చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టిదేనని ఇప్పుడు నేతలు సుద్ధపూసల్లాగా మాట్లాడు తు%శీ%డడం సిగ్గు చేటుగా ఉందన్నారు. ఫిరాయింపుల మీద మాట్లాడే నైతికహక్కు బిఆర్ఎస్కు లేదని వారు చేస్తేనేమో సంసారమా?.తాము చేస్తే వ్యవభిచరమా? అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రశ్నించారు





## షెడ్యూల్ కులాల రిజర్వేషన్‌కు 15 నుండి 18

# శాతానికి పెంచాలి

మాజీఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 09** 2011జనాభా లెక్కల ప్రకారం షెడ్యూల్ కులాలజనాభా15శాతమే ఉందనిఇప్పుడు 18శాతానికి పెరిగిందని,జనాభా ప్రాతి పాదికన ప్రకారం రిజర్వేషన్లను పెంచాలని మాజీ ఉప ముఖ్య మంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే,కడియం.శ్రీహరి ప్రభుత్వాన్ని కోరారు.ఇట్టి విషయంలో కాలయాపన జరగకుండా తక్షణమే షెడ్యూల్ కులాలకు ఏ.బీ.సి వర్గీకరణ ఆధారంగా అమలు చేయాలన్నారు..దేశంలోని ప్రభుత్వం ముందుకు రాని సమయంలో తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో షెడ్యూల్ కూలాల వర్గీకరణకు చట్టభద్దత కల్పించడంతో పాటు షెడ్యూల్ కులాలను ఏ.బీ.సి కేటగిరీలుగా రిజర్వేషన్లు అమలుచేస్తామని ప్రకటించినముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగ, మాదిగ ఉప కులాల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలను తెలియ జేస్తున్నామని ఎమ్మెల్యే కడియం.శ్రీహరి తెలిపారు.



## కార్పొరేట్ విద్యా సంస్థల్లోని విద్యార్థినులపై

# అరాచకాలు.. జేసి చర్యలు తీసుకోవాలి

# సోమవారం ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 09** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో అలాగే పలు మండల తహసీల్దార్ కార్యాలయాల్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒకప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,శాసన మండలి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా సంబంధిత అధికారులకు ఎన్నికల విధులను నిర్వహించడ%శీ% జరుగబడునని తెలిపారు.పైన ముందస్తు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు కలెక్టర్ ఆప్రకటనలో తెలిపారు.జిల్లా ప్రజలు ఈవిషయాన్ని గమనించాలని కోరారు.ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర అంశంపై ఫిబ్రవరి 14న వ్యాసరచన పోటీలు

**మహాముత్తారం ఫిబ్రవరి9 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలో ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి 14 రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర అంశంపై వ్యాసరచన పోటీలు జరగనున్నాయి. మహాముత్తారం గ్రామంలో ఆసక్తి కలిగిన విద్యార్థిని విద్యార్థులు, యువకులు వ్యాసరచన పోటీలో పాల్గొనాలని సొసైటీ వ్యవస్థాపకులు లింగమల్ల శంకరయ్య తెలిపారు. అదే రోజు విద్యార్థులకు ప్రైజ్ మనీ రూపంలో బహుమతులు అందజేస్తామని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు అన్నిరంగల్లో రాణించాలని ఆయన అన్నారు. మహానీయుల జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదవాలని అందులో భాగంగానే వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు సొసైటీ నిర్వాహకులు లింగమల్ల శంకరయ్య తెలిపారు.

# పాలకుర్తి ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి బిజెపి నాయకులకు లేదు

## శాతపురం గ్రామ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు కశిరబోయిన కృష్ణమూర్తి.



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 10** పాలకుర్తి ఎమ్మెల్యే మామీడాల. యశస్విని రెడ్డిని బిజెపి నాయకులకు విమర్శించే స్తాయి లేదని పాలకుర్తి మండలం శాతపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కశిరబోయిన. కృష్ణమూర్తి ఆన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఈనెల7వ తేదీన దేవాదుల కెనాల్ కాల్వ పరిశీలనలో భాగంగా,పాలకుర్తి మండలంలోని శాతపురం గ్రామంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, రైతులతో కలిసి చెరువు పంట పొలాలకు వస్తున్న కాలువలను పరిశీలించి నారన్నారు,ఈసందర్బ%శీ%గా ఎమ్మెల్యే రైతులతో ముఖాముఖిగా మాట్లాడుతూ సమస్యలను తెలుసుకోవడం జరిగిందని తెలిపారు.దానిని జీర్ణించుకోలేని భాజపా నాయకులు వేల్పుల దేవరాజ్, ఎమ్మెల్యేను ఫోటోలకు ఫోజులిస్తున్నారని పత్రిక ప్రకటన చేయడాన్ని, శాతపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నామని ఆన్నారు. తెలుగుదేశం, ప్రజారాజ్యం, బీఆర్ఎస్, భాజపా పార్టీలో మారిన చరిత్ర దేవరాజుకు తప్పాకాంగ్రెస్పార్టీనాయకులకు లేదన్నారు. మచ్చలేని పాలకుర్తి ఎమ్మెల్యేను బిజెపి నాయకులు మరొకసారి విమర్శిస్తే, ఊరుకునేది లేదని కృష్ణమూర్తి హెచ్చరించారు.

## రైతు కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్

# ప్రభుత్వ లక్ష్యం:ఎమ్మెల్యే డా.మురళీ నాయక్

- తీగరాజుపల్లి నుంచి వచ్చే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి రైతులకు సాగునీరు DBM40: కెనాల్ కాలువలను సందర్శించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్
- ఎమ్మెల్యే సొంత ఖర్చులతో కెనాల్‌లో ఉన్న మట్టిని తొలగిస్తున్నారు
- ఎస్సారెస్పీ నీళ్లను రైతులకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే
- కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం





**మహబూబాబాద్/కేసముద్రం , నవభూమి, :-** నేడు వరంగల్ జిల్లా తీగరాజుపల్లి నుంచి వచ్చే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి రైతులకు అందే సాగునీరు %ణదీవీ%40 కెనాల్ కాల్వ ద్వారా మహబూబాబాద్ జిల్లాకి రావాల్సిన నీరు కెనాల్ కాలువల ద్వారా రావల్సిన నీరు మట్టితో నిండి ఉండడం తో నీరు రాక ఇబ్బంది పడుతున్నామని రైతులు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా దానికి స్పందించిన ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ గారి వెంట మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, కేసముద్రం, నెల్లికుదురు మండలల నాయకులను,రైతులను వెంట పెట్టుకొని తీగరాజుపల్లి వద్ద ఉన్న కాకతీయ మైన్ కెనాల్ నీ పరిశించి అక్కడనుండి కెనాల్ వెళుతున్న మార్గం సీతారాంపురం,ఎలుగురు,గుండా వచ్చే కెనాల్ నీ పరిశీలించి తిమ్మాపూర్ వద్ద ఉన్న గేట్ వద్దకు సంబంధిత ఇరిగేషన్ అధికారులకు ఫోన్ చేసి సంఘటన స్థలాన్ని పిలిపించి గేట్ నీ లిఫ్ట్ చేపించి వట్టివాగుకు నీటిని విడుదల చెపించడం జరిగింది.అంతే కాకుండా నెల్లికుదూరు మండలంలోని దిగువ ప్రాంతాలలో ఉన్న పంట పొలాలకు నిరు చేరడం లేదని చెప్పడం తో అదే విధంగా నెక్కొండ మండలం గుడ్లకుంట గ్రామాల నుండి వచ్చే కెనాల్ కాలువను పరిశీలించిన ఎమ్మెల్యే కాలువలు నిండిపోయిన మట్టిని తన సొంత ఖర్చులతో రెండు కిలోమీటర్ల మేర ఉన్న కెనాల్ కాలువలో మట్టిని తీపిస్తానని రెండు రోజుల్లో ఆ నీరు దిగువన ఉన్న పంట పొలాలకు చేరేలా చూస్తానని తెలిపారు.రైతులకు నీటి సమస్య రాకుండా చూడాలని ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వాన్ని ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకూడదని అన్నారు.తెలంగాణ ఏర్పడ్డాక కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులు,కాలువలని బిఆర్ఎస్ వాళ్లు వారి లబ్ధి కోసం వాడుకున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో నిర్మించిన ప్రతి ఒక్క సాగునీరు , త్రాగునీరు ప్రాజెక్టులు, కెనాల్ కాలువలు అన్నీ కూడా కాంగ్రెస్ పార్టీ హయాంలోనే నిర్మించినవే.తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యమే కొనసాగుతుందనీ అంతేకాకుండా పేద ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే మురళి నాయక్ రైతులకు భరోసా నిచ్చారు.

## కార్పొరేట్ విద్యా సంస్థల్లోని విద్యార్థినులపై అరాచకాలు..

# జేసి చర్యలు తీసుకోవాలి

## ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 09** కార్పొరేట్ విద్యాసంస్థల్లోని విద్యార్థినీల పట్ల అరాచకాలతో పాటు యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు చిలువేరు.అభిగౌడ్ తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,జనగామలోని వైష్ణవి హైస్కూల్ ఉండగా తప్పుడు పత్రాలతో శ్రీ చైతన్య అనే పేరుతో నిర్వహిస్తున్న పాఠశాలను యాజమాన్యం నిర్వహిస్తున్నదన్నారు.ఉన్నతమైనస్థానంలో ఉన్న పాఠశాల యాజమాన్యం పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలపై అసభ్యకరంగా ప్రవరిస్తున్నారని వారిపై జిల్లా అదనపు కలెక్టర్ కఠినంగా శిక్షించాలని తెలిపారు.ఇట్టి అరచకాలను విద్యార్థులు వారి తల్లిదండ్రుల సమాచారం మేరకు వెంటనే స్పందించ నాయకులతో పాటు కలసి ఆయొక్క పాఠశాలకు వెళ్లి నిజాలు తెలుసుకునే ప్రయత్నం చేయగా నివ్వెర పోయే నిజాలు బయటకు తెలిసినవని తెలిపారు. క్లాస్ రూమ్లో ఉన్న విద్యార్థినులు అందరు అదే సమస్యను ఫేస్ చేయడం ఆశ్చర్య పరిచిందన్నారు.విద్యార్థుల జీవితాలను కాపాడి సరైన మంచి మార్గంలో నడపాల్సిన గురువే అదే విద్యార్థులతో అసభ్యకరంగా ప్రవర్తించడం చాలా నీచంగా ఉందన్నారు.దానికి శ్రీచైతన్య విద్యా వ్యవస్థ యాజమాన్యం వారికి వత్తాసు పలుకుతూ అప్పటికప్పుడు విషయాన్ని తప్పించుకోవ డానికి బాధ్యులైన డీన్,అసిస్టెంట్ జనరల్ మేనేజర్లను సస్పెండ్ చేస్తున్నామని చెప్పి చేతులు దులుపుకోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఇక్కడే ఇంత దారుణం జరుగుతుంటే ఇక వాళ్ళ విద్య సంస్థల్లో ఎమీ జరుగుతుందోనని ఉహించు కుంటుంటేనే చాలా భయంకరంగా ఉందని తెలిపారు. ఇలాంటి విద్యా సంస్థలను విద్యార్థినులు తల్లిదండ్రులు ఎలా నమ్ముతారోనని వారి బిడ్డలను ఇలాంటి కార్పొరేట్ విద్యా సంస్థలకెలా పంపుతారని అన్నారు.కార్పొరేట్ విద్యాసంస్థల్లో ప్రాణాలు పోతేనే ఎంతో కొంతనిచ్చి ప్రాణాలకు విలువ లేకుండా చేతులు దులుపుకునే ఇలాంటి విద్యా సంస్థలు మనకు అవసరమా??అని సమాజంలోని ప్రతి ఒక్కరు ఆలోచించాలని కోరుకుంటున్నామన్నారు. ఇలంటి సంస్థలకి సహాయం చేస్తున్న అధికారులను కూడా వదలకుండా ప్రజలు ఎంతటి పోరటానికైన సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇలాంటి విషయాల్లో ప్రభత్వం.ఎ%ఱశీ%తో కఠినంగా ఉండాలన్నారు..ఇలాంటి వారిని ప్రజలే అడ్డుకొని తగిన శాస్తితో కార్పొరేట్ విద్యా వ్యవస్థలకు పిల్లలను పంపకుండా వాటిని మూసి వేసేలా తగిన బుద్ధి చెప్పాలన్నారు.ఈకార్యక్రమంలో వివిధ విద్యార్థిసంఘాలతో పాటు నాయకులు కార్తీక్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ ఆద్మీ పార్టీ ఓటమికి ప్రధాన కారణం బిఆర్ఎస్సే

## మాజీఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 09** దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ఆప్ ఆద్మీ పార్టీ ఓటమికి ప్రధాన కారణం బిఆర్ఎస్ వల్లనేనని మాజీ ఉప ముఖ్య మంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఆఫ్ ఆద్మీ పార్టీ ఓడి పోవడంతో కేటీఆర్కు ఎందుకు సంతోషం కలుగుతుందో అర్థం కావడం లేధా?అని అన్నారు.బిఆర్ఎస్తో స్నేహం చేయడం వల్లే ఆప్ ఓడిపోయిందని దానికి పూర్తిగా ప్రధాన కారణం బిఆర్ఎస్సేనని స్పష్టం చేశారు. ఆప్ కాంగ్రెస్తో కలిసి పోటీచేస్తే ఫలితాలు మరోలా ఉండేవని తెలిపారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర అంశంపై 14న వ్యాసరచన పోటీలు

**మహాముత్తారం ఫిబ్రవరి9 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలో ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి 14 రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర అంశంపై వ్యాసరచన పోటీలు జరగనున్నాయి. మహాముత్తారం గ్రామంలో ఆసక్తి కలిగిన విద్యార్థిని విద్యార్థులు, యువకులు వ్యాసరచన పోటీలో పాల్గొనాలని సొసైటీ వ్యవస్థాపకులు లింగమల్ల శంకరయ్య తెలిపారు. అదే రోజు విద్యార్థులకు ప్రైజ్ మనీ రూపంలో బహుమతులు అందజేస్తామని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు అన్నిరంగల్లో రాణించాలని ఆయన అన్నారు. మహానీయుల జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదవాలని అందులో భాగంగానే వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల సొసైటీ నిర్వాహకులు రామగిరి రాజు తెలిపారు.

# గ్రామఅభివృద్ధిపై ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిసిన యువత

**జనగామ నవభూమి ఫిబ్రవరి 09** జిల్లాలోని జఫర్ గడ్ మండలం తిడుగు గ్రామ యువకులు,నాయకులు చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మాజీఉపముఖ్యమంత్రి, స్టేషన్ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా యువకులు మాట్లాడుతూ, తిడుగు గ్రామం నుండి గర్మిళ్లపల్లి వరకు బీటిరోడ్డు నిర్మాణం అలాగే గ్రామంలో ఓపెన్ జిమ్ము ఏర్పాటు, చెక్ డ్యామ్ నిర్మాణం, అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజిల నిర్మాణం చేపట్టాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించినఎమ్మెల్యే తిడుగు నుండి గర్మిళ్లపల్లి వరకు రోడ్డుకు ఇప్పటికే తాత్కాలిక మారమ్మత్తులను చేపట్టినట్లు, శాశ్వత బీటి రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు త్వరలోనే మంజూరు వస్తుందని తెలిపారని తెలిపారు. గ్రామంలోను ఓపెన్ జిమ్తోపాటు అంతర్గత సిసి, రోడ్లు, డ్రైనేజిల నిర్మాణానికి సైతం అతిత్వరలోనే మంజూరుకుఎమ్మెల్యే హామీనివ్వడంతో గ్రామ యువకులు, నాయకులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలోగ్రామయువకులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ అభివృద్ధే ఏకైక ఎజెండాగా

# ముందుకు వెళ్తున్నా

- ఎన్నికైన నియోజకవర్గ అభివృద్ధికి 1000 కోట్ల నిధులు మంజూరు
- త్వరలోనే అభివృద్ధి పనులకు శంకుస్థాపన: పనులను ప్రారంభిస్తాం
- మాజీ ఉప ముఖ్య మంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే,కడియం.శ్రీహరి



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 09** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే ఏకైక ఎజెండగా పని చేస్తున్నామని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.ఆదివారం హన్మకొండ కనకదుర్గ కాలనిలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా అల్గొని మాట్లాడారు.స్టేషన్ ఘనపూర్ ప్రజలు రాజకీయంగా అండగా ఉంటూ ఆశీర్వదిస్తున్నారని, నియోజకవర్గంలో సాగునీరు, విద్యా,వైద్యం, రహదారుల విషయంలో అభివృద్ధి చేసుకోవాల్సి ఉందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలంటే, నియోజక వర్గ అభివృద్ధి జరగాలంటే దానికి ప్రభుత్వ సహకారం ఉండాలని అందుకే కాంగ్రెస్ పార్టీ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వెల్లడించారు. గడిచిన ఏడాది కాలంలో కాంగ్రెస్ పార్టీ ద్వారా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గానికి ఏరకమైన లబ్ధి కలిగిందో ప్రజలకు తెలపాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈగడిచిన సంవత్సర కాలంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని,అందులో భాగంగానే నియోజక వర్గ అభివృద్ధికి సుమారు 1000కోట్ల రూపాయలతో విలువైన పనులకు మంజూరు తీసుకువచ్చానని తెలిపారు.ఈఒక్క ఏడాదిలోనే నియోజక వర్గంలో పలుఅభివృద్ధి పనులను తెలిపారు (1)నియోజకవర్గ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు200కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రీటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం(2)నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందు బాటులోకి తెచ్చేందుకు 45కోట్లతో 100 పడకల అస్పత్రి నిర్మాణం.(3)నియోజకవర్గ కేంద్రం రెవిన్యూ డివిజన్గా అప్ గ్రేడ్ అయినప్పటికీ చాలా కార్యాలయాలకు స్వంత భవనాలు లేవని అందుకోసం 26కోట్లతో ఇంటిగ్రేటెడ్ డివిజినల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణం(4)స్టేషన్ ఘనపూర్ గ్రామ పంచాయతీ?ని మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయడం(5)నియోజకవర్గ రైతులకు రెండు పంటలకు సాగు నీరు అందించడానికి 148కోట్లతో ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ మెయిన్ కెనాల్ సిసి లైనింగ్ నిర్మాణం(6)నియోజకవర్గ కేంద్రంలో 30కోట్లతో డిగ్రీ కళాశాల నిర్మాణం.(7)రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు కేటాయించిందని పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలు అధికంగా ఉన్న స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గానికి అదనంగా మరో 1500 కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరినట్లు తెలిపారు. వారు వెంటనే స్పందించి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి 5000 వేల ఇందిరమ్మ ఇల్లులను హామీ ఇచ్చారని ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున 250కోట్లతో 5000వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేయ నున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులకు అందిస్తామన్నారు.(8)పంచాయతీ రాజ్ శాఖ నుండి రోడ్ల నిర్మాణానికి 53కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు.(9)టీస్ ఎన్పిడిసిఎల్ నుండి 1కోటి రూపాయలతో డివిజనల్ ఆఫీస్ నిర్మాణం, 33/11కేవి మూడు కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణం ( కుర్చపల్లి, సాగరం, కొండాపూర్), వేలేరు మండలం పిచరలో 220/132కేవి సబ్ స్టేషన్ నిర్మాణం జరుగు తుందని, ఈ 220/132 కేవి సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే 6మండలాలకు లోఓల్టేజ్ సమస్య ఉండదని తెలిపారు.(10) కూడా, ఎస్డీఎఫ్, ఈజీఎస్ లద్వారా 25కోట్లు మంజూరు జరిగిందన్నారు.ఇంకా ఆర్ అండ్ బీ శాఖ నుండి 125కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ నుండి 120 కోట్లు, చిల్పూర్, వేలేరు మండల తహసీల్దార్ కార్యాలయల నిర్మాణానికి మంజూరు రావాల్సి ఉందన్నారు. మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు( పెద్దపెండ్యాల, వేలేరు, కంచనపల్లి), వేలేరు, రఘునాథపల్లి మండలలో జూనియర్ కళాశాలలు రావాల్సి ఉందని వీటికి కూడా త్వరలోనే మంజూరు తీసుకువచ్చే బాధ్యతను తీసుకుంటానని నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు. ధర్మసాగర్ రిజర్వాయర్, దేవునూరు గుట్టలలో ఎకో టూరిజంప్రాజెక్టు ఏర్పాటు చేయనున్నట్లు దీనికి సంబందించిన డీపీఆర్ను త్వరలోనే ప్రభుత్వానికి అందించనున్నట్లు తెలిపారు.మొత్తం 1000కోట్ల పైచిలుకు అభివృద్ధి పనులకు మంజూరు తీసుకువచ్చానని త్వరలోనే టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామన్నారు.ప్రారంభించిన 18 నెలల్లోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకువస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. కడియం శ్రీహరి అంటే గిట్టని వారు ఈపనులన్నీ గతంలోనే మంజూరు అయ్యాయని తప్పుడు ప్రచారంతో చేస్తున్నారని ఆరోపించారు. చేతకాని చావలేని సభ్యతా సంస్కారం మరచి సిగ్గులేకుండా మాట్లాడుతున్నారనే వారిపై మండిపడ్డారు. కొన్ని రాజకీయ పార్టీలు, నాయకులు చౌకబారు విమర్శలను చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో100పడకల అస్పత్రులు ఉన్నాయనీ అన్ని నియోజకవర్గ కేంద్రాలు మున్సిపాలిటీలు అయ్యాయని ఒక్క స్టేషన్ ఘనపూర్లో లేకుండా పోయినాయన్నారు గత10ఏండ్లుగా అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండికూడా అవినీతికి పెద్దపీటతో వేసి నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసి నాడని కడియం.శ్రీహరి విమర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతి నిధులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన ఎడవెల్లి సోంమల్లయ్య

- పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోంమల్లయ్య

**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 10** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రం మాంగళ్య ఫంక్షన్ హాల్లో కందుకూరి రాజేందర్ చారి విజయ దంపతుల కూతురు నిష్మిత సారీ ఫంక్షన్ తో పాటు,కుమారుడు ధనుష్ నూతన పట్టు వస్త్రధారణ పంచ కట్టు కార్యక్రమంలో పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవేల్లి సోంమలయ్య ఆదివారం పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కామారపు సునీల్,మైనార్టీ నాయకులు ఎండి యాకూబ్,మాజీ ఎంపిటిసి సోమ నర్సయ్య తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పాలకుర్తి ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి బిజెపి నాయకులకు లేదు

### శాతపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కశిరబోయిన కృష్ణమూర్తి



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 10** పాలకుర్తి ఎమ్మెల్యే మామీడాల. యశస్విని రెడ్డిని బిజెపి నాయకులకు విమర్శించే స్తాయి లేదని పాలకుర్తి మండలం శాతపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కశిరబోయిన. కృష్ణమూర్తి అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఈనెల7వ తేదీన దేవాదుల కెనాల్ కాల్వ పరిశీలనలో భాగంగా,పాలకుర్తి మండలంలోని శాతపురం గ్రామంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, రైతులతో కలిసి చెరువు పంట పొలాలకు వస్తున్న కాలువలను పరిశీలించి నారన్నారు,ఈసందర్బ%శీ%గా ఎమ్మెల్యే రైతులతో ముఖాముఖిగా మాట్లాడుతూ సమస్యలను తెలుసుకోవడం జరిగిందని తెలిపారు.దానిని జీర్ణించుకోలేని భాజపా నాయకులు వేల్పుల దేవరాజ్, ఎమ్మెల్యేను ఫోటోలకు ఫోజులిస్తున్నారని పత్రిక ప్రకటన చేయడాన్ని, శాతపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తెలుగుదేశం, ప్రజారాజ్యం, బీఆర్ఎస్, భాజపా పార్టీలో మారిన చరిత్ర దేవరాజుకు తప్పాకాంగ్రెస్పార్టీనాయకులకు లేదన్నారు. మచ్చలేని పాలకుర్తి ఎమ్మెల్యేను బిజెపి నాయకులు మరొకసారి విమర్శిస్తే, ఊరుకునేది లేదని కృష్ణమూర్తి హెచ్చరించారు.

## మహబూబాబాద్‌లో సోమవారం ప్రజావాణి రద్దు: జిల్లా కలెక్టర్



**మహబూబాబాద్, ఫిబ్రవరి 9, నవభూమి:** మహబూబాబాద్ జిల్లాలో ఫిబ్రవరి 10, సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు.ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో జిల్లా అధికారులు, సిబ్బంది ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నారని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ప్రజావాణి కార్యక్రమానికి సంబంధించి దరఖాస్తులు అందజేయడానికి ప్రజలు ఈ సోమవారం జిల్లా కార్యాలయానికి రావొద్దని సూచించారు.

## చిన్నారుల ఫంక్షన్లలో పాల్గొని ఆశీర్వాదించిన బీఆర్ఎస్ మండల అధ్యక్షులు

### బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్

**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 09** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రం మాంగళ్య పంక్షన్ హాల్లో విశ్వబ్రాహ్మణ సంఘం మండల ప్రధాన కార్యదర్శి కందుకూరి రాజేందర్ చారి-విజయ ల ఆహ్వానం మేరకు వారి కుమార్తె నిఖ్లిత సారి పంక్షన్, కుమారుడు ధనుష్ నూతన పట్టు వస్త్రధారణ,పంచ కట్టు కార్యక్రమంలో ఆదివారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కమ్మగాని నాగన్న, ముత్తోజు రాము,కోల నారాయణ, కీర్తి రాజ్ కమల్, భద్రయ్య చారీ, బాలాగని నాగరాజు, నంగునూరు మహేష్, ఉప్పల సాయి, కూరపాటి ఉదయ్,ప్రెస్ క్లబ్ సభ్యులు గజ్జి సంతోష్ కుమార్, గాదెపాక కిరణ్, తదితరులు, నాయకులు పాల్గొన్నారు.



### పలు మృతుల కుటుంబాలను

## పరామర్శించిన సిపిఎం జిల్లా కార్యదర్శి

**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 09** జిల్లాలోని పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు బెల్లి ఎర్రయ్య(80) మరణం సిపిఎం పార్టీకి తీరని లోటని జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి అన్నారు.ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో భౌతికాయం పై ఎర్రజెండా కప్పి రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈసందర్భంగా కనకా రెడ్డి మాట్లాడుతూ,ఎర్రయ్య మరణించడం చాలా బాధాకరమని బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఎర్రయ్య ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారని అన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, ఎన్ని ఆటంకాలు వచ్చినా, ఎన్ని రాజకీయ పరిణామాలు జరిగిన నమ్మిన ఆశయం కోసం పనిచేసిన వ్యక్తి అని గుర్తు చేశారు. రైతాంగ, కార్మికుల ,అట్టడుగు వర్గాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం పనిచే శారని వివరించారు. భూమి కోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి, కోసం ఎర్రజెండా నేతృత్వంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కాలం నుండి నేటి వరకు గ్రామాల్లో ప్రజలు పడుతున్న అనేక సమస్యలపై స్పందించి పోరాడే పార్టీ సిపిఎం అని అన్నారు. రైతాంగ సాయుధ పోరాటానికి నాంది పలికిన గడ్డ పాలకుర్తి ప్రాంతమని వారు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు అయ్యేంత వరకు అమరవీరుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని పోరాటాలు నిర్వహించ వలసిన ఆవశ్యకత ఎంతైనా పార్టీశ్రేనులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, రాపర్తి సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల కమిటీ సభ్యులు మాసం పల్లి నాగయ్య, ఏదునూరి మాదార్, ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు జ్యోతి ఉపేందర్, గ్రామ నాయకులు బెల్లి సంపత్, పనికిరా రాజు, పనికిరా భాస్కర్, నాయిని శ్రీను, యాధనాల చిరంజీవి, టి. నరసయ్య, పద్మ, శ్రీలత, సోమలక్ష్మి, బి. విజయ, బి. నరసయ్య, బి. వెంకన్న ల తో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.సీపీఎం నాయకురాలు గట్టమ్మ కుటుంబానికి పరామర్శ..పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామంలో 4 రోజుల క్రితం జక్కుల ఘట్టమ్మ మృతిచెందగా విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, వారి కుటుంబానికి ఆదివారం ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు.బాధిత కుటుంబానికి పార్టీ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి**





సభ్యులు సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల కమిటీ సభ్యులు మాసం పల్లి నాగయ్య, ఏదునూరి మదార్, గ్రామ నాయకులు జక్కుల రాజు, కొలగంటి బుచ్చయ్య, జక్కుల సోమన్న, కొంత%శీ% నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి బస్టాండుకు బెంచీల బహుకరణ

### మహాత్మ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గంట రవీందర్

**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 09** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో ఆర్టిసి బస్టాండ్ కు వచ్చే ప్రయాణీకుల సౌకర్యం కోసం మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ ఆద్వర్యంలో బేంచీలను బహుకరించినట్లు ఫౌండేషన్ ఛైర్మెన్,ఆర్టీవో గంట.రవీందర్ తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి బస్సుల కోసం వచ్చే ప్రయాణీకులు కూర్చునేందుకు బేంచీలు లేక ఇబ్బందులు పడుతున్నారే విషయాన్ని తెలుసుకుని వెంటనే సుమారు రూ.20వేలు విలువైన ఎనిమిది బేంచీలను బస్టాండులో ఏర్పాటు చేశామని తెలిపారు.ఈకార్య క్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు పోతుగంటి నర్సయ్య, స్థానిక సిఐ గట్ల మహేందర్ రెడ్డి, సెకండ్ ఎస్సై లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## కేటీఆర్‌పై కేసు పెడితే రౌడీళ్లా ప్రవర్తిస్తున్నారు: మంత్రి పొంగులేటి



**వరంగల్-నవభూమి:** ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలో భద్రకాళి ట్యాంక్ బండ్, టెక్స్ టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి వెల్లడించారు. వరంగల్ రీజియన్‌కు తెలంగాణ ఆర్టీసీ కేటాయించిన 112 ఎలక్ట్రిక్ బస్సుల్లో ఇవాళ(సోమవారం) 50 బస్సులను మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రారంభించారు. హనుమకొండ బాలసముద్రం హయగ్రీవాచారి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి బస్సులను ప్రారంభించారు. మరో 25 బస్సులను సంక్రాంతి లోపు, మిగతా వాటిని ఆ తర్వాత ప్రారంభిస్తామని పొంగులేటి తెలిపారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముగ్గురు మంత్రులూ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. “పర్యావరణానికి హాని కలగకుండా తెలంగాణ ఆర్టీసీని అప్డేట్ చేస్తున్నాం. అందుకే ఎలక్ట్రికల్ బస్సులను అందుబాటులోకి తెస్తున్నాం. హైదరాబాద్‌కు ఏ టెక్నాలజీ వచ్చినా వెంటనే దాన్ని వరంగల్‌కూ తెస్తాం. ఉమ్మడి ఏపీలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. 4.5 లక్షల గృహాలను ఇప్పుడు మొదటి విడతలో ఇస్తాం. రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లు కట్టిస్తాం. అన్ని మండలాల్లో మోడల్ ఇందిరమ్మ గృహాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం. సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు శాంక్షన్ చేస్తాం. ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని పంపించాం. 80 లక్షల మంది ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వాటిని స్క్రూటినీ చేసి పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా లబ్ధిదారులకు అందిస్తాం. దరఖాస్తు చేసుకోని వారు భయపడాల్సిన పనిలేదు. ఇందిరమ్మ గృహాలు అనేది నిరంతర ప్రక్రియ, అర్హులకు తప్పకుండా ఇస్తాం. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తి చేసి అందిస్తాం.